మహిళా కాంగ్రెస్ సమావేశం రసాభాస

- సమావేశం నుంచి వెళ్లిపోయిన పొంగులేటి, తుమ్మల వర్గీయులు
- ఆహ్వానించకపోవడంతో వెనుదిరిగిన మహిళా విభాగ నాయకులు

నాయకులు, కార్యకర్తలకు సర్ది చెప్పుతున్న రాష్ట్ర అధ్యక్షురాలు సునీతరావు

మామిళ్లగూడెం, ఫిబ్రవరి 20: జిల్లా మహిళా కాంగ్రెస్ సమావేశం రసాభాసగా ముగిసింది. తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నగరంలో జిల్లా కాంగ్రెస్ కార్యాలయమైన సంజీవరెడ్డి భవనంలో మంగళవారం మహిళా కాంగ్రెస్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షురాలు సునీతరావు హాజరయ్యారు. దీనికి ముందు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య ఆధ్వర్యంలో మీడియా సమావేశం జరిగింది. అనంతరం పార్టీ మహిళా కార్యకర్తల సమావేశం ప్రారంభమవుతున్న సమయంలో పాలేరు నియోజకవర్గం నుంచి కొందరు మహిళలు, ఖమ్మం నియోజకవర్గం నుంచి మరికొందరు మహిళలు వచ్చి సమావేశం జరిగే హాలు బయట వేచి ఉన్నారు. అనంతరం వారికి వారే హాలు లోపలికి వెళ్లారు. ఈ సమయంలో 'జై పొంగులేటి', 'జై తుమ్మల' అంటూ రెండు వర్గాలకు చెందిన నాయకురాళ్లు నినాదాలు చేశారు. దీంతో ఆగ్రహించిన జిల్లా అధ్యక్షురాలు.. 'మీరు ఎవరి తరపున సమావేశానికి వచ్చారు?' అన్ని ప్రశ్నించారు. ఆ వెంటనే 'సమావేశంలో గొడవ చేయకుండా కూర్చోవాలి' అని సూచించారు. అయితే వచ్చిన వారిలో పొంగులేటి ప్రధాన అనుచరులైన మహిళా నేతలను వేదిక మీదకు ఆహ్వానించకపోవడంతోపాటు వచ్చిన ముఖ్య నాయకురాళ్లను సైతం రాష్ట్ర అధ్యక్షురాలికి పరిచయం చేయకపోవడంతో ఈ రెండు వర్గాలకు చెందిన మహిళా నేతలు బయటకు వచ్చారు. ఈ సమయంలో కాంగ్రెస్ నగర అధ్యక్షుడు జావేద్ రావడంతో బయట వేచి ఉన్న మహిళలు ఆ విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కానీ ఆయన కూడా పెద్దగా పట్టించుకోలేదు. దానికి తోడు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. వెంటనే అప్రమత్తమైన రాష్ట్ర అధ్యక్షురాలు స్వయంగా వేదిక నుంచి దిగి వచ్చారు. అలిగి వెళ్లిపోతున్న వారిని లోపలికి పిలిచి వారిని వారించే ప్రయత్నం చేశారు. తరువాత వారితో ఫొటోలు దిగారు. ఈ సమయంలో మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులుగా గుర్తింపు ఉన్న వారిని మాత్రమే సమావేశానికి పిలిచామని, ఇతరులు గొడవ చేయకూడదని సౌజన్య అన్నారు. దీంతో ఈ రెండు వర్గాలకు చెందిన నాయకురాళ్లు బయటకు వెళ్లిపోయారు. అనంతరం హాలులో ఉన్న వారితో సమావేశం నిర్వహించారు.

పెద్దబీరవల్లికి ఎంపీ నిధులు కేటాయింపు

బోనకల్లు, ఫిబ్రవరి 20: మండల పరిధిలోని పెద్దబీరవల్లి గ్రామానికి ఎంపీ నామా నాగేశ్వరరావు నిధుల నుంచి ఎస్సీకాలనీలోని సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేయడంపై బీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. నాయకులు ఉద్దండు, యన మద్ది శ్రీనివాసరావు, ఉసికల సురేష్ డేగల బాబు ఎంపీ నామాకు కృతజ్ఞతలు తెలిపారు.

నిత్యావసర సరుకుల వితరణ

మధిర, ఫిబ్రవరి 20: బోనకల్లు మండలంలోని గోవిందాపురం-ఎ గ్రామానికి చెందిన భాగం రాకేష్ భాగం ఫౌండేషన్ ద్వారా పలు సేవలు చేస్తున్నారు. దీనిలో భాగంగా మధిరలోని ఆదరణ ఫౌండేషన్‌కు బియ్యం, నిత్యావసర సరుకులను మంగళవారం వితరణగా అందజేశారు. ఫౌండేషన్ సభ్యుడు భాగం రాధాకృష్ణ, కావూరి వెంకట్రావు, భాగం పాపారావు, గుండపనేని రాజేంద్రబాబు, ఎస్కే.రంజాన్‌వలి పాల్గొన్నారు.

వెంకటేశ్వరరావుకు పరామర్శ

వెంకటేశ్వరరావును పరామర్శిస్తున్న జడ్పీ చైర్మన్

మధిర, ఫిబ్రవరి 20: మండల పరిధిలోని మల్లారం గ్రామానికి చెందిన కొంగర వెంకటేశ్వరరావును జడ్పీ చైర్మన్ లింగాల కమల రాజు మంగళవారం పరామర్శించారు. ఆయన ఇటీవల అనారోగ్యం భారిన పడడంతో ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, నాయకులు కరివేద సుధాకర్, బొగ్గుల భాస్కర్‌రెడ్డి ఉన్నారు.

నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి

మధిరరూరల్, ఫిబ్రవరి 20: వేసవిలో మంచినీటి కొరత లేకుండా చూడాలని ఎంపీపీ మెండెం లలిత అధికారులకు సూచించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా తాగు నీటిని సరఫరా చేయాలని, స్పెషల్‌ఆఫీసర్లు, సెక్రటరీలు, ఎంపీటీసీలు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో బీ.వెంకటేశ్వర్లు, అధికారులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఇల్లందు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **మొగిలి మాధవరావు,** S/o: **సీతారాములు, వయస్సు : 34** సం||లు, **వృత్తి :** వ్యవసాయము, **నివాసం :** ప్రొద్దుటూరు గ్రామము, చింతకాని మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
మొదటి షెడ్యూలు : ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్ జిల్లా, ఖమ్మం జిల్లా ప్రజా పరిషత్, ఖమ్మం అర్బన్ మండలము, ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని, మల్లెమడుగు రెవిన్యూ ఇలాకాలోని, కైకొండాయిగూడెంలో గల సర్వే నెంబర్లు : 286/అ, 286/ఇ1 & 286/ఇ2 మింజుమలె, ఖాళీ స్థలము, ప్లాటు నెంబరు : 34 పార్టు (దక్షిణభాగం), విస్తీర్ణం : 138-50 చ||గ||లు = 115-80 చ||మీ||లు, **డాక్యుమెంట్ నెం. 7563/2022** గల స్థిరాస్తికి హద్దులు :**తూర్పు:** ప్లాటు నెం. 33, **పడమర :** పి.నాగయ్య గారి భూమి, **ఉత్తరం :** నేడు నేను కట్టా శ్రీను గారికి విక్రయించిన ప్లాటు నెం. 34 పార్టు, **దక్షిణం :** 30'-0'' వెడల్పు గల రోడ్డు.
జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

INDUSIND BANK LTD.
LIGHT COMMERCIAL VEHICLE FOR SALE
1) ASHOK LEYLAND DOST PLUS BS VI,TS04UE1281 MODEL-2022.
Cell:7338930766
H NO 6-2-102/2, BESIDE POLAS BAKERY NEXT ROAD, JAMMIBANDA NEAR ZP CENTRE, KHAMMAM -507002

ఒరిజినల్ మెమోస్ పోయినవి
నేను గోసు పవన్ S/o. రవికుమార్, R/o. H.No.4-2-169/2/1,శ్రీనివాస్‌నగర్, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా, నేను ది.18.02.2024 నాడు శ్రీనివాస్‌నగర్ ఇంటి దగ్గర నుండి జిరాక్స్ సెంటర్‌కు వెళ్తుండగా మార్గ మధ్యలో నా B.Tech(CSE) IInd year 2-1, 2-2 మెమోస్ (HT.No.20C15A0505), Memos Series : EC302ES, CS402 PC) పోయినవి. దొరికిన వారు పై అడ్రస్‌కు అందచేయగలరు.
Cell : 8247871191

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్లు ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ఖమ్మం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 20 : నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం సావిత్రీబాయి పూలే జీవితచరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో లెక్చరర్లు కృష్ణవేణి, మార్జియాన, అనంతలక్ష్మి, మణి, నాగలక్ష్మి, రమయ్య, ఇందిరా, పద్మావతి పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

ముదిగొండ, ఫిబ్రవరి 20: మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం సబ్‌స్టేషన్ పరిధిలో బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఏఈ శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. 33/11 లైన్ మరమ్మతులు, చెట్ల తొలగింపు దృష్ట్యా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

డీసీసీబీ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

ఖమ్మం వ్యవసాయం, ఫిబ్రవరి 20: 'ఆర్థిక అక్షరాస్యత'పై అనే అంశంపై నాబార్డు సౌజన్యంతో డీసీసీబీ అధికారులు మంగళవారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలోని విద్యార్థినులకు పొదుపు ఆవశ్యకతతోపాటు, పీఎంజేజేబీవై, పీఎంఎస్‌బీవై వంటి బీమా పథకాలపై డీసీసీబీ మేనేజర్లు సత్యకీర్తి, ఉపేంద్రయ్య అవగాహన కల్పించారు. ఎఫ్ఎల్‌సీ రామకృష్ణ, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సీహెచ్ వెంకటేశ్వర్లు, ఈడీసీ కోఆర్డినేటర్ ఇందిర, పద్మావతి, అధ్యాపకులు పాల్గొన్నారు

ఎస్సీ స్టడీ సర్కిల్ గౌరవ డైరెక్టర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

మామిళ్లగూడెం, ఫిబ్రవరి 20: జిల్లాలో తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్సీ స్టడీ సర్కిల్లో గౌరవ డైరెక్టర్‌గా పనిచేసేందుకు అర్హత, ఆసక్తి ఉన్న వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఉప సంచాలకుడు కస్తాల సత్యనారాయణ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారులు పోస్టు గ్రాడ్యుయేట్ చదివి పోటీ పరీక్షల నిమిత్తం గతంలో ఏదైనా విద్యాసంస్థలను నిర్వహించిన లేదా కళాశాలు, పాఠశాలల స్థాయిలో ఉద్యోగ విరమణ పొందిన 65 ఏళ్లలోపు ప్రభుత్వ ఉద్యోగులై ఉండాలని సూచించారు. దరఖాస్తులను ఈనెల 26 సాయంత్రం 5 గంటలలోగా ఐడీవోసీలోని ఎస్సీ సంక్షేమ శాఖ విభాగంలో అందించాలని సూచించారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఇల్లందు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **మోరంపూడి సత్యనారాయణ,** S/o: **సోమయ్య, వయస్సు : 58** సం||లు, **వృత్తి :** వ్యవసాయము, **నివాసం :** లచ్చన్నగూడెం గ్రామము, వేంసూర్ మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
మొదటి షెడ్యూలు : ఖమ్మం జిల్లా అష్యూరెన్సుల రిజిష్ట్రారు మరియు ఖమ్మం జాయింట్ సబ్ రిజిస్ట్రారు అధికార పరిధిలో, ఖమ్మం జిల్లా, ఖమ్మం అర్బన్ మండలం, ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ ఏరియాలో ఖానాపురం హవేలి రెవిన్యూ సర్వే నెం. 282 మింజుమలె, బ్యాంక్ కాలనీ ప్లాటు నెం. 3, 4, 7 పార్ట్ & 8, మొత్తం విస్తీర్ణం : 1174-91 చ||గ|| = 982-37 చ||మీ||, **డాక్యుమెంట్ నెం. 11599/2015** గల స్థిరాస్తికి హద్దులు :**తూర్పు:** 30'-0'' వెడల్పు గల రోడ్డు, **పడమర :** రఘు గారి గృహము మరియు గల్లీ ఇ.నెం. 6-3-261 & యం.రవీందర్ గారి ప్లాటు నెం. 3 పార్ట్, **ఉత్తరం :** 30'-0'' వెడల్పు గల రోడ్డు, **దక్షిణం :** 20'-0'' వెడల్పు గల రోడ్డు.
రెండవ షెడ్యూలు : "SRUJANA APPARTMENT" అను పేరు గల అపార్ట్‌మెంట్ నందు Fourth Floor, H.No. 6-3-259/32, Flat No. 503 గల ఆర్.సి.సి. నిర్మాణ వైశాల్యం : (కామన్ ఏరియా యుక్తముగా) 1413-00 చ||అ|| విద్యుత్ సర్వీస్, మొత్తం స్థలం విస్తీర్ణం : 1174-91 చ||గ||లలో అవిభాజ్యపు విస్తీర్ణం : 36-27 చ||గ|| = 30-32 చ||మీ|| మరియు అందు గల సమస్త ఫిక్స్చర్స్ యుక్తముగా **డాక్యుమెంట్ నెం. 11599/2015** గల స్థిరాస్తికి హద్దులు :**తూర్పు:** Corridor & Lift, **పడమర :** Open to Sky, **ఉత్తరం :** Open to Sky, **దక్షిణం :** Open to Sky & Lift.
జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

నగరంలో మాజీ మంత్రి అజయ్‌కుమార్ పర్యటన

సాయిబాబా మందిరంలో పూజలు చేస్తున్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం, ఫిబ్రవరి 20: మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మంగళవారం ఖమ్మం నగరంలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాలు, శుభ కార్యాలకు హాజరయ్యారు. కార్పొరేటర్ చామకురి వెంకన్న కుమార్తె ప్రశాంతి వివాహం ఇటీవల జరుగగా మంత్రి అజయ్ నూతన దంపతులను ఆశీర్వదించారు. అనంతరం అనారోగ్యంతో మమత ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఏపూరి కృష్ణారావును పరామర్శించారు. తరువాత గాంధీచౌక్ సాయిబాబా ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. 56వ డివిజన్ విజయనగర్ కాలనీకి చెందిన కొమ్ము రాజు శ్రీనివాస్ ఇటీవల మృతిచెందడంతో ఆయన నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం శ్రీనివాస్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు బీరెడ్డి నాగచంద్రారెడ్డి, పసుమర్తి రామ్మోహన్, పైడిపల్లి రోహిణి సత్యనారాయణ, మోతారపు శ్రావణి సుధాకర్, వేములపల్లి వెంకన్న, కన్నం ప్రసన్నకృష్ణ, శీలంశెట్టి వీరభద్రం, గుత్తా రవి, గొరోజు వసంత్, బిక్కసాని జశ్వంత్, బండారు శ్రీనివాస్, పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి: అదనపు కలెక్టర్

రఘునాథపాలెం, ఫిబ్రవరి 20: పదో తరగతి వార్షిక పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థినులను సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ డీ.మధుసూదన్‌నాయక్ ఉపాధ్యాయులకు సూచించారు. పరీక్షలంటే వారిలో భయం పోగొట్టేలా బోధించాలని అన్నారు. ఖమ్మం అర్బన్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పదో తరగతి గదిని సందర్శించి విద్యార్థినులతో మాట్లాడారు. వారి సందేహాలను నివృత్తి చేశారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అనంతరం కిచెన్ షెడ్, కూరగాయలు, సరుకులను పరిశీలించారు. హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి నృత్య పోటీల్లో 'సర్వజ్ఞ' విద్యార్థిని ప్రతిభ

అవార్డు అందుకుంటున్న సాయిరిధి

ఖమ్మం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 20: ఏపీలోని విజయవాడలో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి నృత్య పోటీల్లో ఖమ్మం విద్యార్థిని మేడేపల్లి సాయిరిధి ప్రతిభ చాటింది. నగరంలోని వీడీవోస్ కాలనీలోని సర్వజ్ఞ పాఠశాలలో 1వ తరగతి చదువుతున్న ఈ బాలిక భారత ముని జయంతి సందర్భంగా అక్కడి ఘంటసాల వేంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత కళాశాలలో ఇటీవల జరిగిన పోటీల్లో పాల్గొన్నది. 400 మంది బాలికలు హాజరైన ఈ పోటీల్లో ఈమె ద్వితీయ బహుమతిని కైవసం చేసుకుంది. విజేతలకు సంస్కార భారతి కళాసాహిత్య సంస్థ నిర్వాహకులు, రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ టీవీఎస్ కృష్ణ, వీవీ భాస్కర శర్మ బహుమతులను ప్రదానం చేశారు. కాగా, ఈ చిన్నారిని సర్వజ్ఞ పాఠశాల యాజమాన్య బాధ్యులు మంగళవారం అభినందించారు.

ఎంపీ వద్దిరాజును కలిసిన బీఆర్ఎస్ నాయకులు


శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

రఘునాథపాలెం, ఫిబ్రవరి 20: రాజ్యసభ సభ్యుడిగా వద్దిరాజు రవిచంద్రను అధికారికంగా ప్రకటించడం పట్ల మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్‌లోని వద్దిరాజు నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీని కలిసిన వారిలో సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు మాదంశెట్టి హరిప్రసాద్, నాయకులు నున్నా శ్రీనివాసరావు, చెరుకూరి భిక్షమయ్య, తోట వెంకట్, మేళ్లచెరువు శివయ్య తదితరులు ఉన్నారు.

విద్యార్థులను చితకబాదిన ఉపాధ్యాయుడు

మాదిరిపురం గురుకుల పాఠశాలలో ఘటన

రోడ్డెక్కి ఆందోళనకు దిగిన విద్యార్థులు

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 20 : ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలోని మాదిరిపురం గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో మంగళవారం ఓ ఉపాధ్యాయుడు విద్యార్థులను చితకబాదాడు. వివరాల్లోకెళ్తే.. మార్కులు తక్కువ వచ్చాయంటూ తెలుగు ఉపాధ్యాయుడు లక్ష్మణ్‌రావు 20 మంది విద్యార్థులను విచక్షణారహితంగా కొట్టాడు. వారిలో చరణ్, అజయ్ వీపుపై గాయాలయ్యాయి. దీంతో విద్యార్థులంతా కలిసి పక్కనే ఉన్న ఖమ్మం- వరంగల్ జాతీయ రహదారిపై ఆందోళనకు దిగారు. ఉపాధ్యాయుడిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ గిరిధర్‌రెడ్డి పాఠశాల వద్దకు చేరుకొని పరిస్థితిని అదుపుచేశారు.

మాజీ ఎమ్మెల్యే నివాళి

పెనుబల్లి, ఫిబ్రవరి 20: బయ్యన్నగూడెనికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కొల్లి మురళి మంగళవారం గుండెపోటుతో మంగళవారం మృతి చెందాడు. సమాచారం అందుకున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆఫ్ సప్తగిరి వీఎం బంజర ప్రతినిధుల ఆధ్వర్యంలో వైద్యసిబ్బంది మృతుడి కళ్లను నేత్రదానం కోసం తీసి తరలించారు.

యాదయ్య త్యాగం మరువలేనిది

రఘునాథపాలెం, ఫిబ్రవరి 20: తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన అమరుడు సర్దార్ సిరిపురపు యాదయ్య త్యాగం మరువలేనిదని తెలంగాణ ఉద్యమగారులు ములక సురేశ్, బొమ్మెర రామ్మూర్తి, బత్తుల సోమయ్య పేర్కొన్నారు. యాదయ్య వర్ధంతి సందర్భంగా ఉద్యమకారుడు డోకుపర్తి సుబ్బారావు ఆధ్వర్యంలో ఖమ్మంలోని అమరువీరుల స్థూపం వద్ద మంగళవారం యాదయ్యకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన త్యాగాన్ని గుర్తు చేసుకున్నారు. ఉద్యమకారులు మంచికంటి నరేశ్, నరేందర్, సతీశ్, కృష్ణ, పద్మాచారి, రాజేశ్, నాగేశ్వరరావు, రమాదేవి, సంగమేశ్వరరావు, ఆంజనేయులు పాల్గొన్నారు.

మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో న్యూఇరా విద్యార్థుల ప్రతిభ

ఖమ్మం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 20 : నగరంలోని న్యూఇరా పాఠశాలకు చెందిన విద్యార్థులు శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ నిర్వహించిన మ్యాథ్స్ ఒలింపియాడ్ ఫైనల్ టెస్ట్‌లో విద్యార్థులు అభిజ్ఞ్, రుచిత, వేదశ్రీ, దేవహర్షలు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చారని డైరెక్టర్ భూమేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులను పాఠశాల చైర్మన్ ఐవీ రమణారావు, ఉపాధ్యాయులు అభినందించారు.

ఒలింపియాడ్ జిల్లా టాపర్‌గా సర్వజ్ఞ విద్యార్థి ప్రతిభ

ఖమ్మం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 20 : నగరంలోని సర్వజ్ఞ పాఠశాలకు చెందిన 5వ తరగతి విద్యార్థి అక్షయ్‌రుత్విక్ ఒలింపియాడ్ పరీక్షల్లో జిల్లా టాపర్‌గా నిలిచినట్లు డైరెక్టర్ రాజా వాసిరెడ్డి నాగేంద్రకుమార్ తెలిపారు. ఇంగ్లీష్ విభాగంలో 50కి 44మార్కులతో ప్రథమస్థానం సాధించినట్లు పేర్కొన్నారు. విద్యార్థిని డైరెక్టర్ కొలిపార నీలిమ, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

రామాలయ నిర్మాణానికి శంకుస్థాపన

సత్తుపల్లి రూరల్, ఫిబ్రవరి 20: తాళ్లమడలో నిర్మించ తలపెట్టిన రామాలయానికి మంగళవారం గ్రామస్తులు భూమిపూజ చేశారు. త్వరలోనే ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని నిర్వాహకులు తెలిపారు.

కరపత్రం ఆవిష్కరణ

సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 20: జేవీఆర్ ప్రభుత్వ కళాశాలలో డిగ్రీలో ప్రవేశాలకు యాజమాన్యం రూపొందించిన కరపత్రాలను మంగళవారం ఎమ్మెల్యే మట్టా రాగమయి, కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వీరన్న, ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ రామచందర్‌రావు, అకడమిక్ కో-ఆర్డినేటర్ ఎం.రాంబాబు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్

ఖమ్మం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 20 : బయలాజికల్ సైన్స్, భౌతిక శాస్త్రం, టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో సంయుక్తంగా మంగళవారం నగరంలోని సైన్స్ మ్యూజియం ఆవరణలో జిల్లాస్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో సోమశేఖర శర్మ మాట్లాడుతూ... పదో తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు సబ్జెక్ట్ ఫోరం టీచర్స్ ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని కోరారు. రెండు నెలలో సైన్స్ మ్యూజియం ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో 53మంది పాల్గొనగా ప్రథమ బహుమతి నేలకొండపల్లి సోషల్ వేల్ఫేర్ గురుకులం , ద్వితీయ బహుమతి జల్లేపల్లి హైస్కూల్, తృతీయ బహుమతి వేంసూర్ హైస్కూల్ విద్యార్థులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ కేశవపట్నం రవికుమార్, ఫోరం జిల్లా అధ్యక్షుడు రేపాల శ్రీనివాసరావు, డీసీఈబీ సెక్రటరీ నారాయణరావు, ప్రభాకర్‌రెడ్డి, జగదీశ్వర్, ఐలయ్య, శ్రీనివాస్, ఇనుముల వెంకటేశ్వర్లు, డాన్ బాస్కో తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియోపై సన్నాహక సమావేశం

ఎర్రుపాలెం, ఫిబ్రవరి 20: మండల పరిధిలోని బనిగండ్లపాడు పీహెచ్‌సీలో వైద్యులు డాక్టర్ శశిపూర్ణ పల్స్‌పోలియోపై మంగళవారం ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బందితో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శశిపూర్ణ మాట్లాడుతూ.. మార్చి 3న పల్స్ పోలియో ఉంటుందని, 0- 5 సంవత్సరాల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. ఆయుర్వేద వైద్యులు వెంకట్‌లాల్, కంటి వైద్యులు ప్రవీణ్‌కుమార్, సీహెచ్‌వో కాంతమ్మ, పీహెచ్ఎన్ రాణి, సూపర్‌వైజర్లు కే.వెంకటేశ్వరరావు, జే.వెంకటేశ్వరరావు, హెల్త్‌అసిస్టెంట్లు సుధాకర్, శాయిరెడ్డి, అశోక్, వెంకటేశ్వరరెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 20: విద్యుదాఘాతంతో వ్యక్తి మృతిచెందిన ఘటన మంగళవారం మండలంలోని కొక్కిరేణి గ్రామంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన గద్దల గోపయ్య (69) రేకుల ఇంట్లో నివాసం ఉంటున్నాడు. ఇంట్లో కరెంటు స్విచ్ బోర్డు తీస్తుండగా విద్యుదాఘాతంతో స్పృహ కోల్పోయాడు. కుటుంబ సభ్యులు అతన్ని చికిత్స నిమిత్తం తిరుమలాయపాలెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుడికి భార్య వెంకటమ్మ, కుమార్తె, కుమారుడు ఉన్నారు. కుమారుడు చంద్రశేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

చింతకాని, ఫిబ్రవరి 20 : చిన్నమండవ మున్నేరు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్సై షేక్ నాగుల్‌మీరా మంగళవారం తెలిపారు. ఎటువంటి కూపన్లు లేకుండా ఇసుకను ఖమ్మం తరలిస్తుండగా జగన్నాథపురం అడ్డరోడ్డు వద్ద పట్టుకున్నామని, ట్రాక్టర్లను పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశామని పేర్కొన్నారు.

మతిస్థిమితం లేని వ్యక్తిపై దాడి

పెనుబల్లి, ఫిబ్రవరి 20: గుర్తుతెలియని వ్యక్తులు చిన్నపిల్లలను అపహరిస్తున్నారనే నెపంతో వీఎం బంజరకు చెందిన కొందరు మంగళవారం ఓ మతిస్థిమితం లేని వ్యక్తిపై దాడి చేశారు. సమాచారం అందుకున్న ఎస్సై వెంకటేష్ ఘటనా స్థలానికి చేరుకొని బాధితుడిపై దాడికి పాల్పడిన పలువురిపై కేసు నమోదు చేశారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎట్టిపరిస్థితుల్లోనూ చట్టాన్ని చేతిలోకి తీసుకురాకూడదన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

సత్తుపల్లి రూరల్, ఫిబ్రవరి 20: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రగాయాల పాలైన ఘటన వేంసూరు మండలం తాటాకులగూడెంలో చోటుచసుకున్నది. తెలిసిన వివరాల ప్రకారం.. ఏపీలోని కృష్ణా జిల్లా విస్సన్నపేట మండలం కూనపరాజుపర్వకు చెందిన సనగం శివ మంగళవారం ద్విచక్రవాహనంపై సత్తుపల్లి వస్తున్నాడు. ఈక్రమంలో వేగంగా వస్తున్న కారు తాటాకులగూడెం వద్ద ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. ఘటనలో శివ తీవ్ర గాయాలపాలయ్యాడు. స్థానికులు క్షతగాత్రుడిని సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

మల్టీపర్పస్ వర్కర్‌పై కేసు

పెనుబల్లి, ఫిబ్రవరి 20: మండలపాడు పంచాయతీ సెక్రటరీ కామిశెట్టి నరసింహారావు సోమవారం విధుల్లో ఉండగా ఇదే గ్రామానికి చెందిన మల్టీపర్పస్ వర్కర్ తడికమళ్ల మన్మథరావు విధులకు ఆటంకం కలిగించాడు. దూషిస్తూ పంచాయతీ సెక్రటరీ ద్విచక్రవాహనాన్ని ధ్వంసం చేశాడు. దీంతో పంచాయతీ సెక్రటరీ పోలీసులను ఆశ్రయించాడు. ఆయన ఫిర్యాదు మేరకు మల్టీపర్పస్ వర్కర్‌పై పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

ఎంపీ వద్దిరాజుకు సండ్ర శుభాకాంక్షలు

కల్లూరు, ఫిబ్రవరి 20 : ఖమ్మం నుంచి రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా వద్దిరాజు రవిచంద్రను మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య హైదరాబాద్‌లో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి.. శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. రవిచంద్రను తిరిగి రాజ్యసభకు ఎంపిక చేయడం పట్ల బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు సండ్ర ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయనతోపాటు పసుమర్తి వెంకటేశ్వరరావు ఉన్నారు.

మధిర కోర్టు భవన నిర్మాణానికి రూ.24 కోట్లు మంజూరు

మధిర, ఫిబ్రవరి 20: మధిరలో శిథిలావస్థకు చేరిన మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు నిర్మాణానికి ఎట్టకేలకు మోక్షం లభించింది. కేసీఆర్ ప్రభుత్వంలో నూతన భవనాన్ని మంజూరు చేస్తున్నట్లు జీవో జారీ చేసింది. ప్రస్తుతం లీగల్ అఫైర్స్, శాసనసభా వ్యవహార జస్టిస్ వి భాగాల ప్రిన్సిపల్ సెక్రటరీ మధిర కోర్టు నిర్మాణానికి రూ.24 కోట్లు నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కోర్టు శిథిలావస్థకు చేరుకోవడంతో ప్రస్తుతం తాత్కాలికంగా పశుసంవర్ధక శాఖ భవనంలో కోర్టును కొనసాగిస్తున్నారు. ఎట్టకేలకు నిధులు మంజూరు చేయడంతో న్యాయవాదుల సంఘం హర్షం వ్యక్తం చేసింది.

ప్రతిభ చాటిన 'ప్రియదర్శిని' విద్యార్థినులు

ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 20: బెంగుళూర్‌కు చెందిన సన్‌గ్లేర్ టెక్నాలజీస్ లిమిటెడ్ నిర్వహించిన ఇంటర్వ్యూలలో ప్రియదర్శిని మహిళా ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. మంగళవారం కళాశాలలో జరిగిన ఎంపికల్లో మొత్తం 168 మంది హాజరుకాగా 59 మంది ఎంపికయ్యారు. కళాశాల చైర్మన్ కాట్రపల్లి నవీన్‌బాబు, ప్రిన్సిపాల్ డాక్టర్ బీ గోపాల్ విద్యార్థినులను అభినందించారు. కార్యక్రమంలో డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ, వివిధ విభాగాల అధిపతులు, ట్రైనింగ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుంది

ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 20: కార్యకర్తల కుటుంబాలకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్ అన్నారు. ముత్తగూడెం, నాయుడుపేట గ్రామాలకు చెందిన కార్యకర్తలు ఇద్దరు ఇటీవల వివిధ కారణాలతో చనిపోయారు. వారికి బీఆర్ఎస్ క్రియాశీలక సభ్యుత్వం ఉండడంతో పార్టీ ద్వారా మంజూరైన రూ.2లక్షల చెక్కులను బెల్లం వేణుగోపాల్ బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, మోహన్, రవికుమార్, వీరభద్రం, ఉదయ్, శ్రీను, కనయ్య, జానకిరాములు పాల్గొన్నారు.

వసతిగృహాన్ని తనిఖీ చేసిన తహసీల్దార్

బోనకల్లు, ఫిబ్రవరి 20: మండల కేంద్రంలోని బాలికల సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలను కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం రాత్రి తహసీల్దార్ పున్నం చందర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన గురుకులంలో ఎస్ఎస్‌సీ, ఇంటర్ విద్యార్థులు పరీక్షలకు ఎలా ప్రీపేర్ అవుతున్నారనే విషయాన్ని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరీక్షలు సమీపిస్తున్నాయనే ఆందోళన చెందకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు.

బాధిత కుటుంబాలకు చెక్కుల పంపిణీ

కూసుమంచి(నేలకొండపల్లి), ఫిబ్రవరి 20: బీఆర్ఎస్ పార్టీలో సభ్యత్వం కలిగి ఇటీవల వివిధ కారణాలతో చనిపోయిన బాధిత కుటుంబాలకు పార్టీ నుంచి మంజూరైన చెక్కులను మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య పార్టీ కార్యాలయంలో అందజేశారు. మండలంలోని హరిస్వామి గౌడ్, బాణోత్ బాలాజీ, కనమర్లపుడి నాగరాజుకు ఒక్కొక్కరికీ రూ.2 లక్షల చొప్పున బీమా చెక్కులను అందజేశామని తెలిపారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కల్లూరు, ఫిబ్రవరి 20: రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను డ్వాక్రా మహిళలు సద్వినియోగం చేసుకోవాలని నాగార్జున గ్రామీణ వికాస్ బ్యాంకు మేనేజర్ రవికుమార్ సూచించారు. పట్టణంలోని మండల ఉషోదయ మండల సమాఖ్య స్త్రీశక్తి భవనంలో మంగళవారం నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఏపీఎం వెంకటరామారావు, ఫీల్డ్ ఆఫీసర్ సునీల్, సీసీలు పాల్గొన్నారు.

మేడారానికి తరలివెళ్లిన భక్తులు

కారేపల్లి, ఫిబ్రవరి 20: ములుగు జిల్లాలో జరుగనున్న మేడారం సమక్క సారక్క జాతరకు మంగళవారం మండలం నుంచి భారీగా భక్తులు పలు వాహనాల్లో తరలివెళ్లారు. వెళ్లేముందు స్థానిక దుకాణాల వద్ద తమ బరువుకు సమానమైన బంగారాన్ని (బెల్లం) తూకం వేయించుకున్నారు. అనంతరం బంగారాన్ని సమక్క సారక్కకు సమర్పించేందుకు జాతరకు తరలివెళ్లారు.

రాంనారాయణకు మంత్రి తుమ్మల పరామర్శ

ఖమ్మం, ఫిబ్రవరి 20: ఖమ్మం నగరానికి చెందిన సీనియర్ జర్నలిస్టు కే.రాంనారాయణను రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం ఆయన నివాసంలో పరామర్శించారు. రాంనారాయణ ఇటీవల గుండె సంబంధిత వ్యాధికి హైదరాబాద్ ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించుకొని చికిత్స చేయించుకున్నారు. కోలుకున్న తరువాత ఖమ్మంలోని తన ఇంటికి చేరుకొని విశ్రాంతి తీసుకున్నారు. విషయం తెలుసుకున్న మంత్రి తుమ్మల మంగళవారం రాంనారాయణ నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.

వీవీ పాలెం సొసైటీ చైర్మన్‌గా సైదుబాబు

రఘునాథపాలెం, ఫిబ్రవరి 20: రఘునాథపాలెం మండలం వీ వెంకటాయపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన చైర్మన్‌గా అల్లిపురానికి చెందిన రావూరి సైదుబాబును ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా సహకార అధికారి మురళీధర్‌రావు మంగళవారం వీ వెంకటాయపాలెం సొసైటీ కార్యాలయంలో నూతన చైర్మన్ ఎన్నికను చేపట్టారు. మొత్తం 13 మంది డైరెక్టర్లకు గాను 10 మంది హాజరయ్యారు. రావూరి సైదుబాబు నామినేషన్ దాఖలు చేశారు. వైస్ చైర్మన్ రావెళ్ల శ్రీనివాస్ ప్రతిపాదించగా మరో మహిళా డైరెక్టర్ జోగి అనిత బలపర్చారు. 8 మంది డైరెక్టర్లు ఆమోదించారు. ఈ ఎన్నికను డీసీవో అధికారికంగా ప్రకటించి చైర్మన్‌గా సైదుబాబుకు బాధ్యతలు అప్పగించారు.

జేవీఆర్ ఓసీలో విదేశీ బృందం

సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 20: పట్టణ శివారులోని సింగరేణి కొత్తగూడెం ఏరియా జేవీఆర్ ఓసీని మంగళవారం రష్యాకు చెందిన గ్యాజ్‌ప్రోం మల్టీ నేషనల్ కంపెనీ ప్రతినిధులు సందర్శించారు. ఓసీ పరిధిలో సంస్థ వినియోగిస్తున్న సాంకేతికతపై అధికారులను ఆరా తీశారు. అత్యాధునిక యంత్ర పరికరాలపై అధ్యయనం చేశారు. వారికి ఏరియా జీఎం షాలెంరాజు స్వాగతం పలికారు.

'తూతూమంత్రంగా'కాలుష్య నియంత్రణ' అధికారుల పర్యటన

సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 20: సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్‌కాస్ట్ మైన్, సైలో బంకర్ ప్రభావిత ప్రాంతాలైన కిష్టారం, అంబేద్కర్‌నగర్ కాలనీల్లో మంగళవారం పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు పర్యటించారు. కాలుష్య ప్రభావం స్థానికంగా ఎలా ఉందనే అంశంపై అంచనా వేశారు. వీరి పర్యటన తూతుమంత్రంగా సాగిందని, కాలుష్య తీవ్రతను తగ్గించే పనిలో అధికారులు ఉన్నారని స్థానికులు ఆరోపించారు.